GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 2-4-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# పశువుల పాకలు పూర్తయ్యేనా?

పశు పోషకులు, కోళ్ల పెంపకందారులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా ఉపాధి హామీలో వందశాతం రాయితీతో పశు వుల షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది.

2లో

- జిల్లాకు 250 షెడ్లు మంజూరు
- ఇప్పటివరకు 40 శాతం మాత్రమే పూర్తి
- గడువులోగా పూర్తి చేసేందుకు అధికారుల కసరత్తు

వాంకిడి, పశు పోషకులు, కోళ్ల పెంపకందారులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా ఉపాధి హామీలో వందశాతం రాయితీతో పశువుల షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. జిల్లాలోని రైతులు షెడ్లు నిర్మించుకునేందుకు ముందుకు

# భూ భారతి చట్టంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఖమ్మంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి
- ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలు లేని గ్రామాలే మా లక్ష్యం
- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసమే 10,954 మంది జీపీఓల నియామకం
- మా ఆత్మగౌరవం కాపాడిన ప్రజా ప్రభుత్వానికి, జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి గారికి రుణపడి ఉంటాం
- జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు

6లో

# హెచ్‌సీయూలో పోరాటం ఆపేదేలే అంటున్న విద్యార్థులు

రోజురోజుకూ ఉధృతమవుతున్న ఉద్యమం

రేవంత్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

2లో

# సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సన్న బియ్యం అందించాలనే ప్రభుత్వాలు ఆలోచన ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, మాజీ కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, నాయకులు చిల్లా శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పశువుల పాకలు పూర్తయ్యేనా?

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్నా నిర్మాణపు పనులు మాత్రం నత్తనడకన కొనసాగుతున్నాయి. మంజూరైన వాటిలో సగం మాత్రమే నిర్మాణాలు పూర్తిగా చేపట్టగా మిగిలినవి ఇంకా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. నిధుల విడుదలలో నిబంధనలు క్షేత్రస్థాయిలో నిర్మాణాల పురోగతికి ప్రధాన ప్రతి బంధకాలుగా మారుతున్నాయి. కూలీల వేతనం 1,081 రూపాయలు మినహా మిగిలిన నిధులన్నీ నిర్మాణం పూర్తయ్యకే అందిస్తుండటంతో అబ్ధిదారులు వీటి నిర్మాణాలపై ఆసక్తి చూపడంలేదు. ఈ నెలాఖరు ఆర్థిక సవత్సరం పూర్తవుతుండటంతో వందశాతం నిర్మాణాలు పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం ఉపాధిహామీ పథకం, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో షెడ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించింది. ఈ మేరకు పశువుల షెడ్లు మంజూరుచేస్తూ నిధులను విడుదల చేసింది. కోళ్ల షెడ్లను సైతం ప్రతీ మండలంలో తప్పనిసరిగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పశువుల షెడ్డుకు ఒక్కో దానికి రూ. 85 వేల రూపాయలను వందశాతం రాయితీతో రైతులకు అందిస్తున్నారు. కోళ్ల షెడ్లకు ఒక్కో దానికి రూ. 2.90 లక్షల వరకు నిధులను అందజేస్తున్నారు. దీనికి రైతులు స్థలం, పశు వులు ఉన్నట్లు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత మండల పశు వైద్యాధికారుల చేత ధ్రువీకరించాలి. ప్రభుత్వం వీటి నిర్మాణాలకు నిధులు వందశాతం ఇస్తున్నా ప్రజల్లో సరైన అవగాహన లేని కారణంగా రైతులు, మహిళలు ఆశించిన మేరకు ముందుకు రావడంలేదు.దజిల్లాలో ఇప్పటివరకు మొత్తం 250 షెడ్లు మంజూరయ్యాయి. ఇందులో 202 పశువుల షెడ్లు, 31 మేకలు, గొర్రెల షెడ్లు, 17 పౌల్ట్రీ షెడ్‌లు మంజూరయ్యాయి. 202 పశువుల షెడ్లకు కోటి 87 లక్షల రూపాయలు, మేకలు, గొర్రెల షెడ్లకు 39 లక్షల రూపాయలు, పౌల్ట్రీ షెడ్లకు 40 లక్షల రూపాయలను కేటాయించారు. ఇప్పటివరకు కేవలం 40 శాతం మాత్రమే పూర్తి కాగా మిగితా షెడ్లు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా నిర్మాణ దశల్లో ఉన్న షెడ్లను ఈ నెలాఖరులోగా వందశాతం పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈమేరకు నిర్మాణ దశలో ఉన్న షెడ్లను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# హెచ్‌సీయూలో పోరాటం ఆపేదేలే అంటున్న విద్యార్థులు






కొండాపూర్, ఏప్రిల్ 1: హెచ్‌సీయూలో విద్యార్థుల ఆందోళన ఉధృతంగా సాగుతున్నది. తరగతులను బహిష్కరించి మెయిన్ గేట్ వద్దకు భారీ ర్యాలీగా తరలి వచ్చి అక్కడే బైఠాయించి కాంగ్రెస్ పాలనకు, సీఎం రేవంత్‌రెడ్డి నియంతృత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హెచ్‌సీయూ నుంచి పోలీసులు వెళ్లిపోవాలంటూ నినదించగా పోలీసులు, విద్యార్థులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయగా విద్యార్థులను వర్సిటీలోకి నెట్టేసి ప్రధాన గేట్ మూసేయగా.. వారు విశ్వవిద్యాలయం లోపల టెంట్ వేసుకొని ఆందోళన కొనసాగిస్తున్నారు. విద్యార్థులు చేస్తున్న ఈ ఉద్యమానికి పలు రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల యూనియన్లు మద్దతు తెలిపాయి. ఇందులో భాగంగా మంగళవారం సీపీఎం, సీపీఐ, బీజేవైఎం, బీజేపీ, పీఎస్‌యూ స్టూడెంట్ యూనియన్ల ప్రతినిధులు సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకోగా పోలీసులు వారిని అడ్డుకొన్నారు. ఈడ్చుకుంటూ తీసుకు వెళ్లి వాహనాల్లో పడేశారు. నార్సింగి, కొల్లూరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో వర్సిటీ ప్రధాన గేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఒకవైపు హెచ్‌సీయూ భూములను వేలం వేయవద్దంటూ వేలాది మంది విద్యార్థులు ఆందోళన చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం మాత్రం భారీ బందోబస్తు మధ్య వందలాది జేసీబీలతో అడవులను తొలగిస్తూ, వన్య ప్రాణుల నివాసాలను తుడిచేస్తూ వేగంగా పనులను కొనసాగిస్తున్నారు.

**వన్యప్రాణుల మృత్యువాత..**

యూనివర్సిటీలోని భూమ్నులు చదును చేస్తుండడంతో వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నారు. జేసీబీలతో పనులు చేస్తుండగా జింక మృతి చెందిందని విద్యార్థులు తెలిపారు. ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్‌గా మారుతున్నాయి. పచ్చని అడవి, జీవ వైవిధ్యం దెబ్బతింటుంటే తెలంగాణ సమాజం నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. జంతు ప్రేమికులు, పర్యావరణవేత్తలు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు.



## ప్రేమ విఫలమై.. యువకుడి ఆత్మహత్య



కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 1: జీవితంలో అనుకున్నది సాధించలేకపోయాను, ప్రేమలో విఫలమైయ్యాను..నా చావుకు ఎవరు బాధ్యులు కాదంటూ.. సూసైడ్ నోట్ రాసి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్టేషన్ ఎస్ఐ రూప తెలిపిన వివరాల ప్రకారం%ౌ% సిద్దిపేట పట్టణం ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన ఉప్పరపల్లి మహేందర్ (25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కేపీహెచ్‌బీ కాలనీ అడ్డగుట్టలో ప్రైవేట్ హాస్టల్లో ఉంటున్నాడు. ఉద్యోగానికి రాజీనామా చేసి పండుగకు ఊరేళ్ల కుండా అక్కడే ఉండిపోయాడు. సోమవారం హాస్టల్ గది నుంచి బయటికి రాకుండా తలుపులు వేసుకోవడంతో అనుమానం వచ్చిన హాస్టల్ నిర్వాహకులు పరిశీలించగా మహేందర్ ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోగా అక్కడ సూసైడ్ నోట్ లభించింది. ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించిన పోలీసులు మృతదేహాన్ని గాంధీ వైద్యశాలకు తరలించారు.

## స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడుల పేరుతో మోసం

**నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే అధికలాభాలు ఎలా వస్తాయో సలహాలు చెప్పి లాభాల ఆశచూపి పెట్టుబడులు పెట్టించి లక్షల రూపాయలు కొట్టేసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాకు చెందిన శివశంకర్ అనే డేటాఎంట్రీ ఆపరేటర్‌ను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్‌చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రైవేటు ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ పోలీసులు కేసు నమోదుచేసుకుని నిందితుడిని పట్టుకున్నారు. బాధితుడికి ఒక నెంబర్ నుంచి వాట్సప్ మెసేజ్ వచ్చిందని, అందులో ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టి లాభాలు అర్జించడానికి కావలసిన సలహాలు చెబుతామని, ఇందుకోసం తాము పంపిన లింక్ క్లిక్ చేసి వాట్సప్ గ్రూపులో జాయిన్ అయి పెట్టుబడులు పెట్టాలని సైబర్ నేరగాళ్లు సూచించారు. ఇన్‌స్టిట్యూషనల్ స్టాక్స్, ఓటీసీ స్టాక్స్, శామ్‌కో గ్రూప్ స్టాక్స్‌లో పెట్టుబడులుపెడితే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వచ్చేలా చేస్తామని నమ్మించారు.దదీంతో బాధితుడు వారి మాటలు నమ్మి ఆ గ్రూపులో చేరి పెట్టుబడుల రూపంలో రూ.14,63,046లు తన అకౌంట్‌నుంచి వివిధ అకౌంట్లకు పంపాడు. ఆ తర్వాత లాభాలు చూపించడంతో విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నిస్తే అవి కావాలంటే మరిన్ని డబ్బులు పెట్టుబడి పెట్టాలంటూ చెప్పారని, ఆ తర్వాత వారిని సంప్రదించాలని ప్రయత్నిస్తే స్పందించలేదని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి నిందితుడిని పట్టుకుని అతని వద్ద రెండు సెల్‌ఫోన్లు, నాలుగు చెక్‌బుక్స్, 2 డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు దేశవ్యాప్తంగా రెండు నేరాల్లో నిందితుడుగా ఉన్నాడని, అందులో ఒకటి తెలంగాణలో ఉందని వారు తెలిపారు.

## ముచ్చర్ల లొ సన్న బియ్యం పంపిణి



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 01:** తెలంగాణ రాష్ట్ర పేదలందరికీ రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని మంగళవారం నాడు హత్నూర మండలంలోని ముచ్చర్ల గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి మీనంపల్లి కిషన్ రావు, మాజీ ఉప సర్పంచ్ వై. క్రిష్ణ, గ్రామ పెద్దలు మచకూరి శ్రీకాంత్, ఎం.సదానందం, సిహెచ్ రాజు, వి.శంకర్, రేషన్ డీలర్ కృష్ణ రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కులదేవత గంగమ్మ కు గంగపుత్రుల ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి :** మన తెలుగు పండుగలను ఘనంగా జరుపుకోడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్తు తరాల వారికి అందించిన వారమవుతామని మల్కాజ్గిరి గంగ పుత్ర సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ సమీపంలో గంగపుత్ర కులదేవత గంగమ్మకు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సభ్యులు, మల్కాజిగిరిలో ఉన్న గంగపుత్ర సోదరులు నూతన విశ్వ వాసు నామ సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. గంగపుత్ర సోదర, సోదరీమణులు తమ పిల్లాపాపలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. నేటి ఆధునిక కాలంలో మన ఆచారాలు,సంస్కృతి సంప్రదాయాలను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని గంగమ్మ దీవెన పొందారు.



# సంస్థాన్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

- నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి
- ఆర్డీవో శేఖర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపూర్,ఏప్రిల్ 01(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని రేషన్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి నెలకు 6 కేజీల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడం నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలోని కార్డుదారులకు సన్నాబియ్యం కార్యక్రమం పంపిన చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మీద పెట్టుకొని కొన్ని వేల కుటుంబాలలో పేదలకు అన్నం పెడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గ విస్తరణ లో మంత్రి పదవి ఖాయమని నియోజకవర్గ తాగు సాగునీటి అన్ని రంగాలులో మంత్రి గా ముందుకు తీసుకెళ్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి నారాయణపూర్ తాసిల్దార్ కృష్ణ డిటిసిఎస్ బాలమణి పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త పబ్బు రాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ బుజ్జి నాయక్ గుత్త ఉమా ప్రేమ చందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి విరుమల భానుమతి వెంకటేష్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందు గల బాలకృష్ణ,



జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఏపూరి సతీష్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జక్కలి ఐలయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీను నాయక్,మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి నోముల మాధవరెడ్డి కొన్ రెడ్డి నరసింహ, కాంగ్రెస్ నాయకులు మునగాల రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కడి చంద్రారెడ్డి రేషన్ డీలర్లు మహేశ్వరం స్వామి,యాదయ్య, చిలుకూరి శ్రీనివాస్ కే లక్ష్మయ్య కే శ్రీనివాస్, కే శంకరయ్య, పాపిరెడ్డి,భూపాల్ రెడ్డి, సత్తయ్య, అనసూయ, లింగయ్య, జగదీశ్వరి, రాములు,పాండు గన్నిరాం , విజయలక్ష్మి శంకర్ రవి మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సంక్షేమము కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా రేషన్ షాప్ ల ద్వారా పంపిణీ చేయనున్న సన్న బియ్యం కార్యక్రమాని మల్కాజిగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోనీ ఓల్డ్ మల్కాజ్గిరి బస్తి, ఓల్డ్ నేరేడ్మెట్ మరియు భగత్ సింగ్ నగర్ బస్తిలో, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రేషన్ షాప్ డీలర్ ద్వారా డివిజన్ లోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వని, పేదల సంక్షేమము కోసం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమము లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ గౌడ్ , సానాది శంకర్, సాయినాథ్ గౌడ్, భాస్కర్




, సంజయ్ కుమార్, రాజు, రాజశేఖర్, మోర శ్రీకాంత్ ముదిరాజ్, శోభన్ బాబు, లక్ష్మీపతి, వినయ్ నిరుగొండ, సాయిబాబా, అరుణ్ గోగీకర్, యూత్ నాయకులు నగేష్, సాయి గౌడ్, సాయినాథ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..!: ఉప్పల వెంకటేష్

- ప్రమాదవశాత్తు కాలిపోయిన షాపు యజమానికి రూ.కుటుంబాలను రూ.1,16,000/- ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలో బస్టాండ్ వెనకాల గల ఎంఎస్ సొల్యూషన్ కంప్యూటర్ రిపేరింగ్ షాపు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సోమవారం కాలిపోయిన షాపులను పరిశీలించి బాధితులను ఓదార్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.50 లక్షల మేర నష్టం వాటిల్లడంతో షాపు యజమానులు రఘు, రాకేష్ కుమార్ లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తానని ఉప్పల వెంకటేష్ తెలిపారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యులు వేముల ప్రభావతి, శివ వసంత ఇంటి నిర్మాణం కోసం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అనంతరం ఇటీవలే కల్వకుర్తి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన బీచని బాలకృష్ణ, కోశాధికారి రవి లను ఉప్పల వెంకటేష్ శు



భాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరీ రమేష్, ఖాజా, భగత్ సింగ్, భీమయ్య, ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి అధ్యక్షుడు ప్రసాద్, శేఖర్, వహీద్, రాఘవేందర్, మనోహర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపు

**భువనగిరి, ఏప్రిల్ 01(క్రైమ్ మిర్రర్):** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ ను, జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ సిపిఎం నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించుకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని నర్సింహ డిమాండ్ చేసినారు.




# సన్న బియ్యం పంపిణీతో పేదల ఆకలి తీర్చిన ప్రభుత్వం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి నిరుపేదల ఆకలి తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను 90% అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డు దారులకు సంవత్సరానికి 10 వేల కోట్ల రూపాయల వ్యయంతో సన్నబియ్యం పంపిణీ చేపట్టడం హర్షనీయం అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని కార్డుదారులకు సన్న బియ్యం అందించిన ఘనత దక్కిందని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తొనుకునూరి సైదులు, గుగులోతు కృష్ణ, బంటు బద్రి, పసుల అశోక్ యాదవ్, తహసిల్దార్ శ్రీనివాసరావు, రేషన్ డీలర్లు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభమైంది. మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన ప్రజలకు సన్నబియ్యం అందించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ కూలి దుర్మరణం



**క్రైమ్ మిర్రర్ మద్దిరాల:** మద్దిరాల మండలం కుంటపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం పెద్దముప్పారం గ్రామానికి చెందిన అలువాల స్వరాజ్యం భర్త లేట్ వెంకటయ్య, వయసు: 58 సం,,లు ప్రతి రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం కుంటపల్లి గ్రామానికి మిరపకాయ వేరుటకు కులీకి వెళ్ళుటకు తన తోటి కూలీలు ఆటోలో వస్తుండగా వారికోసం ఎదురుచూసి కూలీల ఆటో రాగానే ఉదయం ఐదున్నరకు కుంటపల్లి గ్రామ పంచాయతీ ముందు ఆగిఉన్న ఆటో దగ్గరకు వెళ్ళి ఆటో పక్కన నిలబడి తోటి కూలీలతో మాట్లాడుతుండగా మద్దిరాల వైపు నుండి ఒక గుర్తు తెలియని కారు వస్తు అట్టి కారు డ్రైవర్ కారును అతివేగంగా అజాగ్రత్తగా నడిపి అదుపు చేయలేక ఆటో పక్క నిలబడి ఉన్న అలువాల స్వరాజ్యం యాక్సిడెంట్ అవడంతో ఆమెకు తలకు, కాళ్ళకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే చనిపోయినది. మృతురాలుకు ఇద్దరు కూతుళ్ళు సంతానం, చిన్న కూతురు ధర్మరపు రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహా%శీ%ను అప్పగించనైనది.

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయవద్దని ప్రశ్నిస్తే డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులను రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేస్తున్నారు. అధికారం బలంతో ప్రభుత్వ ఆస్తిని అమ్మలేరు, సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించుకుంటాం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్. మంగళవారం నాడు ఉదయం చిట్యాల మండలం లో డివైఎఫ్ఐ నాయకులను ముందస్తు అక్రమ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ హెచ్ సి యు 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయవద్దని ప్రశ్నిస్తే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ అరెస్టు చేస్తున్నారు. హైదరాబాద్ కు ప్రాణ వాయువు అందిస్తున్న హెచ్ సి యు వేలం ఆపాలన్నారు. అనేక రకాల జీవరాశులు నివసిస్తుంటే దోజర్లు పెట్టి చెట్లు మొత్తం నెలమట్టం చేస్తున్నారు. పర్యావరణం దెబ్బ తీస్తూ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలను మేధావులు అందరు ఖండించాలి అన్నారు. క్యాంపస్ లోకి పోలీసులు వెళ్లి విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి అక్రమ అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపక పోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువత ఏకం అయి ప్రభుత్వం పై ప్రతిఘటనా తప్పదన్నారు అరెస్ట్ అయినా వారిలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు గోలి సాయి కిరణ్, కూరాకుల బాలు, అంతటి ఆది ప్రకాష్, మెరుగుమల్ల శ్రీశాంత్, ఆరూరి పవన్ తదితరులు ఉన్నారు.





# పేదలకు వరంగా మారిన సన్నబియ్యం పంపిణీ

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీని నర్సంపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ మాజీ సర్పంచ్ హనుమాన్ నాయక్ చేతులమీదుగా అట్టహాసంగా ప్రారంభించారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సన్నబియం పంపిణీ కార్యక్రమం, నేడు పేదలకు వరమని, నిరుపేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణి ప్రజల కడుపు నింపుతుందని, గత ప్రభుత్వాలు చెయ్యలేని పనిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి ఇచ్చిన మాట ప్రకారం సన్న అందిస్తున్నారని కొనియాడారు.. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సన్న బియ్యం పంపిణీని అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ చెవ్వ కొండల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కలమ్మఅంజిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రభుత్వ భూమి విక్రయాన్ని అడ్డుకోవడం సమంజసమేనని కేశంపేట మండల బిజెపి నాయకులు అన్నారు.బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉద్యమం చేస్తామన్న భయంతో కేశంపేట పోలీసులు మండల బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టడాన్ని బిజెపి వ్యతిరేకిస్తుందన్నారు. బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ద్వారా ఉద్యమాన్ని ఆపలేరన్నారు. అరెస్ట్ అయినవారిలో బీజేపీ నాయకులు, రోల్లు రఘురాములు గౌడ్, పసుల నరసింహ యాదవ్, కంచుకోట మహేష్, కర్రెడ్ల నరేందర్ రెడ్డి,కంచుకోట నర్సింలు, తట్టేపల్లి నరసింహ, లెంకపోతుల విఠల్ గౌడ్,పాలది శ్రీనివాస్ గుప్త,మల్లుమ్కర్ శివాజీ,పాండు రంగా రెడ్డి,కుమారస్వామి గుప్త, రమేష్ గౌడ్, జెట్టూరి గోపాల్ రెడ్డి,సామ శంకర్ రెడ్డి, గోగికర్ నర్సింగ్, పగిడిపాళ కోటి, కర్నాటి వినోద్ గౌడ్, తదితరులు



# ప్రజా పంపిణీలో ప్రజాప్రభుత్వం ద్వారా విప్లవాత్మకమైన మార్పు

**రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** దేశంలో ఏ రాష్ట్రంలో పంపిణీ చేయని విదంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని మంగళవారం కందుకూరు మండల పరదిలోని బాచుపల్లిలో మాజీ ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు చెవులపల్లి క్రిష్ణ మరయు నాయకులతో కలసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసి అణగారిన, బడుగు, బలహీన వర్గాల దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పమని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మెదటి నుండి పేద ప్రజల పక్షపాతి అని, అణగారిన, బడుగు, బలహీన వర్గాల దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పము ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) పథకాన్ని డెబ్బై మూడు సంవత్సరాల క్రితం 1957లో మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారని, గత ప్రభుత్వంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు డీలర్లతో కుమ్మక్కై ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల దొడ్డు బియ్యం దారితప్పి కోళ్ల ఫారాలు, బీర్ల కంపెనీలు, హొటళ్లు, తోపుడు ఇడ్లీ, దోసెల బండ్లకు చేరుతూ అవినీతి, అక్రమాలకు ఆలవాలం కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంకురార్పణకు శ్రీకారం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, కప్పాటి భూపాల్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి, మద్దెల శ్రీశైలం, కత్తుల వెంకటేష్, కత్తుల శ్రీశైలం, ఆనగోని నగేష్ గౌడ్, నవీన్ గౌడ్, మలగల విజయ్, కుమార్, శంకరయ్య యాదవ్, బాలమల్లేష్ యాదవ్, అర్థం కృష్ణ గుప్త, జహంగీర్, ఎర్ర రాములు, హరీష్ గౌడ్, భూత్ అధ్యక్షుడు కత్తుల రాజశేఖర్, గ్రామ పెద్దలు మలగల శ్రీశైలం, నగేష్ గౌడ్ దువ్వాసి అంజయ్య, కృష్ణ యాదవ్, కర్రే యాదయ్య, వడ్ల లక్ష్మయ్య, పగడాల మల్లయ్య, బాలగోని సునీత, అలీమా, చెన్నమ్మ మరియు పెద్దిగాని సరిత ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** పెద్దోడు తినే సన్నబియ్యమే పేదోడు కూడా తినాలనే ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన మాట కోసం ఒక్కొక్క పథకాన్ని విడతల వారీగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన పాపను పోలేదని ఆయన అన్నారు. దేశంలోని ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడా వీరేశం,బ్లాక్ అద్యక్షులు జగదీశ్వర్,మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి,భాస్కర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, హనుమగల రమేష్, శ్రీధర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,సురేష్ రెడ్డి,పర్వతాలు,రామ్ రెడ్డి, రావుల పెంటయ్య, కోడూరు రాములు ,పల్లె ఆనంద్,భాస్కర్, రూప్ల నాయక్, గిరి యాదవ్,తుమ్మల గోపాల్, ప్రకాశ్, ఆవ రాఘవేందర్, మహిళా నాయకురాలు అనసూయ,రేణుక, నర్సమ్మ, చెన్నమ్మ, ముత్యాలమ్మ, పాండు, నాగేష్, పవన్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, నరసింహ, ప్రకాశ్ చారి, వెంకటేష్, భీమయ్య, సురేష్, లింగం, మల్లేష్ గౌడ్, మల్లేష్, రాజేష్, సచిన్, పాల్గొన్నారు.

# పేద ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : వల్లపు సుభాన్ యాదవ్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఉచిత సన్న బియ్యం పథకంలో భాగంగా కెఎల్ఆర్ ఆదేశాల మేరకు నాదర్గుల్ లో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వల్లపు సుభాన్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల అభివృద్దె లక్ష్యం పని చెయ్యడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వల్లపు సుభాన్ యాదవ్, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు పుట్టగళ్ల జగన్ , బంగారి అశోక్, వెంకటేష్ యాదవ్, ఎనిమిదవ వార్డు ప్రెసిడెంట్ గడ్డం జనార్ధన్ బాలాపూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, బంగారి శంకర్, గడ్డం భాస్కర్ రెడ్డి, గణేష్, రేషన్ డీలర్ జెనిగే రమేష్, కొమ్ము జగదీష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది.

# భూ భారతి చట్టంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఖమ్మంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి
- ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలు లేని గ్రామాలే మా లక్ష్యం
- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసమే 10,954 మంది జీపీఓల నియామకం
- మా ఆత్మగౌరవం కాపాడిన ప్రజా ప్రభుత్వానికి, జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి గారికి రుణపడి ఉంటాం
- జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న భూ భారతి చట్టంతోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి అసలైన మార్గమని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఖమ్మం లోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ లో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు సారథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం సమర్ధవంతంగా నిర్వహించుకోవడానికి ప్రజా ప్రభుత్వం 10,954 గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని లచ్చిరెడ్డి అన్నారు. ప్రధానంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పాటు భూ భారతి చట్టం-2025తో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతులకు క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలందించేందుకు 10,954 మంది గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేశారని తెలిపారు. పూర్వ వీఆర్వోలు వీఆర్ఏలను మళ్లీ మాతృసంస్థలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పూర్ వీఅర్వోలు వీఆర్ ఏ ల కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ఏర్పాటు తహశీల్దార్లు ఆర్డీఓలు జేసీలు కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టంతో పునరుద్ధరించుకున్నామని లచ్చిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన రెవెన్యూ శాఖను బలోపేతం చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి లచ్చిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో జీఓ నం. 317 తో రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిన నేపథ్యంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా స్పౌజ్ మెడికల్ తదితర కోణాలలో ప్రభుత్వం బదిలీలను చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల




మంజూరు జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం తహశీల్దార్లు ఆర్డీఓలు జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర అండతో రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఉద్యోగులకు అండగా నిలిచిందని అన్నారు. 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వ పెద్దలతో ఒప్పించామని లచ్చిరెడ్డి తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వీఆర్వోలు వీఆర్ఏ లను అన్యాయంగా అర్ధరాత్రి లాటరీ పద్ధతిలో వివిధ శాఖలకు బదిపలీ చేసి ఆత్మాభిమానం దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి గారి సారధ్యంలో వీఆర్వోలకు పూర్వవైభవం సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు డీఎస్ వెంకన్న మంగీలాల్ సర్వే విభాగం ఉద్యోగుల సంఘం నాయకులు బుచ్చయ్య టిజిటీఏ ఖమ్మం భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్ టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్ టీజీటీఏ కోశాధికారి శ్రీనివాస్ శంకర్రావు టిజీటీఏ రాష్ట్ర బాధ్యులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షిస్తాం : ఐజీ సత్యనారాయణ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(ఊరుకొండ):** నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట శివారులో శనివారం రాత్రి వివాహిత పై అత్యాచారం చేసిన ఏడుగురిని కఠినంగా శిక్షిస్తామని ఐజీ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామాన్ని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున తో సందర్శించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ఊర్కొండ పేట ఆంజనేయ స్వామి ఆలయం నిత్యం దైవారాధనలు చేస్తూ, భజనలు చేసుకుంటూ భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. శనివారం రాత్రి భజనలతో, జాగరణ చేస్తూ సంప్రదాయ బద్ధంగా పూజలు చేసి, భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందని ఐజీ తెలిపారు.. ఉమ్మడి జిల్లా నుండి కాకుండా చుట్టుప్రక్కల జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఈ క్షేత్రానికి వస్తారని, ఇదే అదునుగా భావించి ఈ దుండగులు వచ్చిన వారి కదలికలను గుర్తించి దాడులు చేస్తున్నారని వారి విచారణలో తేలిందని అన్నారు. అత్యాచారానికి పాల్పడిన నిందితులకు క్రిమినల్ లా, ఫోక్సో చట్టాలపై అవగాహన ఉందన్నారు. మైనర్ల విషయంలో జాగ్రత్తలు తీసుకొని వారి నుండి నగదు, బంగారం తీసుకుని వదిలేసేవారని తెలిపారు. ఈ విధంగా వివాహితపై టార్గెట్ చేసినట్లు తెలుస్తోందన్నారు. తెలివిగా ఆలోచించి క్రైమ్ చేయడానికి పూనుకున్నారని చెప్పారు. ఎస్పీ, డీఎస్పీ, సీఐ పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుందని, తప్పు చేసిన వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని నిందితులను కఠినంగా శిక్షిస్తామని ఐజీ చెప్పారు.





# ఘనంగా అడ్లూరి జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష్మణ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో విరజిల్లుతూ మంత్రివర్గంలో చోటు దక్కాలని, ప్రజలకు అందుబాటులో ఉండుకుంటూ ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న లక్ష్మణ్ కుమార్ సేవలు రాష్ట్రమంతా చేసేలా భగవంతుని ఆశీస్సులు కావాలని ప్రార్థన చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్యావ పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి కేక్ కట్ చేసి కస్తూర్బా గాంధీ స్కూల్ లో స్వీట్లు, పండ్ల,పంపిణీచేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయభాస్కర్ బండారి శ్రీనివాస్ సంది మల్లారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్, అధికార ప్రతినిధి పూసల తిరుపతి, కడారి తిరుపతి, తోట మల్లేశం, మద్దెల సుధీర్ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఓయూ జేఏసీ చైర్మన్ కోలాపూర్ చంద్రశేఖర్, అమిరి శెట్టి లక్ష్మీనారాయణ,శ్రీరామ్ అంజయ్య,పటేల్ సత్యనారాయణ రెడ్డి, అజ్మీర అంజి నాయక్, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, మారం కొమురయ్య, కాసవిని కుమార్, మోదుంపల్లి ఎర్ర అంజయ్య, లక్ష్మణ్, చెట్ల కిషన్, కొంచెం రాజేందర్, చాట్లా ప్రశాంత్, లింగంపల్లి మహేష్, నరేందర్, పెద్ద సత్యం,ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు విష్ణు, నీరటి రాజేందర్, బుర్ర సంపత్ కుమార్, తడగొండ కుమార్, లక్ష్మణ్, పుల్కం జలపతి, మాడిశెట్టి లక్ష్మీనారాయణ, ఆత్మకూరు అశోక్,మల్యాల ఎల్లయ్య, పలువు రు నాయకులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపేద వారి ఇంటికి సన్నబియ్యం అందించి వారి కళ్లల్లో ఆనందం చూడడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ అన్నారు. ఖానాపూర్‌లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కృష్ణ, ఖానాపూర్ మాజీ సర్పంచ్‌లు మన్నె గండయ్య, రామేశ్వరం నర్సింహ్మా, పిఏసిఎస్ చైర్మన్ తోల్‌కట్ట కృష్ణ, దేవదాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం నడపడం చేతకాక యూనివర్సిటీ భూములు అమ్మకం

రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి గండిపేట్(క్రైం మిర్రర్): కాంగ్రెస్ ప్రభుత్వం నడపడం చేతకాక యూనివర్సిటీ భూములు అమ్మకం చేస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హెచ్‌సీయూ భూములను చదును చేయకుండా అడ్డుకుంటామని బీజేపీ పిలుపు మేరకు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌సీయూ భూములపై టీజీఐఐసీ ఆధ్వర్యంలో అధికారులు, పోలీసుల సమక్షంలో రాత్రింబవళ్లు అడవిని చదును చేస్తున్నారన్నారు. అరుదైన జంతువు, వృక్ష సందప కలిగిన అందమైన ప్రాంతాన్ని జేసీబీలు అలువైపులా చుట్టుముట్టి అడవిని నామరూపం లేకుండా చేస్తున్నారన్నారు. అడవిని మైదానంగా మార్చి కార్పొరేట్ కంపెనీలకు వేలంలో కట్టబట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అత్యుత్సాహం ఎందుకు ప్రదర్శిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున తప్పకుండా దీన్ని అడ్డుకుంటామని బీజేపీ పార్టీ తగిన బుద్ధి చెప్తాదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలి

- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర



**గండిపేట్(క్రైం మిర్రర్):** నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి ధరఖాస్తు చేసుకోని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రుణాలు పొందాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి 14వ తేదీవరకు కిస్మత్‌పూర్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలో అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఆధార్ కార్డు, కుల ధవీకరణ పత్రం, ఆధాయం ధవీకరణ పత్రం, ఆహార భద్రత కార్డు, వికలాంగులకు వికలాంగుల ధవీకరణ పత్రం, విద్య అర్హతలు, ఏదైనా ట్రైనింగ్ పొందిన దవీకరణ పత్రం, డైవింగ్ లైసెన్స్ జత చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ/ఈడబ్ల్యుఎస్ వర్గాలు ధరఖాస్తు చేసుకోని ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేయాలని అన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

- రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్నబియ్యం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైయ్యారు. అనంతరం మాట్లాడుతూ ఉగాది, రంజాన్ పండుగల శుభ సందర్భంగా పేద వారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని 3.10 కోట్ల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తారన్నారు. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చైనా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. ఏ ప్రభుత్వాలు ఉన్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరన్నారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. పేద వారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. పేదలు దొడ్డు బియ్య తినలేరు పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేద వారి ఇంటికి ప్రతి రోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈగడ్డమీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసే పేదవారికి అండగా ఉంటామన్నారు. దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిందన్నారు. ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉందన్నారు. రైతుల శ్రమ ఎక్కడికి పోదని ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశామన్నారు. మొదట్లోనే 7,652 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించామన్నారు. రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచామన్నారు. రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. సన్నవడ్లు పండిసేస్త 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రొత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సన్నబియ్యం పండిస్తున్నారన్నారు. సన్నవడ్లను బోనస్, అత్యధికంగా రైతు రుణమాఫీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ లతాప్రేమ్‌గౌడ్, మాజీ సర్పంచ్ హరికృష్ణ, పాండుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్‌లో సన్నబియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకులు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రేషన్ షాపుల వద్ద మంగళవారం లబ్ధిదారులకు ఉచితంగా సన్నబియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సురేష్‌గౌడ్, సంగారెడ్డి, రేషన్ షాప్ డీలర్లు మద్దూరి జగన్, కనకమామిడి శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గుడ్‌మార్నింగ్ మణికొండ

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండలో బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా ఫ్రెండ్స్ కాలనీ పార్క్ నుంచి తులిప్ గార్డెన్ కాలనీ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. తెలంగాణ మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు చెప్పాపెట్టకుండా ఆస్తిపన్ను పెంచడం దారుణమన్నారు. మణికొండ మున్సిపాలిటీ అధికారులు మాత్రం ఇంటి పన్ను కొందరికి పెంచక, నోటీసు లాంటిది ఇవ్వకుండా కొందరికి మూడు రెట్లు పెంచడం, పెంచిన తీరును మున్సిపల్ అధికారులను ప్రశ్నించినప్పుడు వారు సమాధానాలు చెప్పడం లేదన్నారు. మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించడం లేదన్నారు. కొన్ని చోట్ల రిపేర్లు కారణంగా మట్టి కుప్పలు గుట్టలు గుట్టలుగా పోసి ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. చెత్త కుప్పలు పెరిగిపోయి దోమలు విజృంభిస్తున్నాయన్నారు. అధికారులు వెంటనే సమస్యలపై స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్,



ప్రధాన కార్యదర్శి గుట్ట మీది నరేందర్, బుద్దోలు బాబు, శ్రీనివాస్‌చారి, అందే లక్ష్మణ్‌రావు, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, సంఘం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, దిలీప్, బొడ్డు శ్రీధర్, సుమనళిని తదితరులున్నారు.

## ప్రభుత్వం తలసేమియా వ్యాధి నివారణకు చర్యలు ముమ్మరం చేయాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్(ఏసీఎఫ్) అధ్యక్షులు వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నర్సింహ్మ, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను కలిశారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అండగా నిలిచి వారిని ఆదుకోవాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వినయ్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో చాలా మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారన్నారు. తలసేమియా అనేది వారసత్వంగా వచ్చే రక్త రుగ్మత, దీనిలో శరీరం తగినంత హిమోగ్లోబిన్‌ను తయారు చేయలేకపోతుందన్నారు. మన శారీరక లక్షణాలు చాలా వరకు మన తల్లిదండ్రుల నుంచి తీసుకునే జాన్యువుల ద్వారా సంక్రమిస్తాయన్నారు. తలసేమియాతో బాధపడుతున్న వారికి తరచుగా రక్తమార్పిడి చేయాల్సి ఉంటుందన్నారు. శివరాంపల్లిలోని తలసేమియా అండ్ సికెల్ సెల్ సొసైటీ ఆస్పటల్, రీసెర్చ్ సెంటర్‌లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి చికిత్స అందిస్తున్నారన్నారు. ఈ వ్యాధి



నివారణకు తల్లిద్రులు ప్రెగ్నెంసీ ముందు రక్త పరీక్ష చేయించుకోవడం అతి ముఖ్యమైందన్నారు. కానీ చాలా మంది ఈ వ్యాధి గుర్తించి తెలియకపోవడం వల్ల సజరైన అవగాహన లేకపోవడం వల్ల, తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నారు. శివరాంపల్లిలోని ఆసుపత్రికి వచ్చి పరిశీలించి వారికి అండగా నిలవాలని కోరామన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో జరిగే తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపు**

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హోటల్లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. మంగళవారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే. రామస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్. మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు ఎలాంటి పనిలో భద్రత లేకుండా పోయిందని ప్రమాదవశాత్తు కిందపడి చనిపోయిన అంగవైకల్యం చెందిన ఆదుకునే నాధుడే లేకుండా పోయారని ఆయన ఆవేదన చెందారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది వలస కార్మికులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ



నిర్మాణరంగంలో పనిచేస్తున్న వీరికి సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా బహుళ అంతస్తులలో పనులు చేయిస్తూ అతి తక్కువ జీతాలు ఇస్తున్నారని వలస కార్మికులను శ్రమ దోపిడీకి చేస్తున్న కార్పొరేట్ బహుళ నిర్మాణ కంపెనీల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు. ఏప్రిల్ 21, 22 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ రంగంలో ఎదురైతున్న సమస్యల మీద చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మహాసభల విజయవంతానికి జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బాబురావు, మహాదేవ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపులలో సన్నబియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ, మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ మణికొండ మర్రిచెట్టు వద్ద ఉన్న రేషన్ షాపులో అర్హులైన పేదల ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, ముత్యాలు, బి.రాజు, కిరణ్‌కుమార్, బి.శ్రీరాములు, రవికాంత్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, మహేష్‌రెడ్డి, ఇందిరరామ్‌రెడ్డి, శివానందరెడ్డి, శ్రీనివాస్‌చారి, శ్రావణ్‌కుమార్, సావిత్రి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన మహాత్మాజ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ సభ్యులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కె.కృష్ణమాచారి, మాజీ అధ్యక్షులు డి.సత్యనారాయణముదిరాజ్, కరణం యాదయ్యముదిరాజ్, అడికే అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున్‌గౌడ్, కొండల్‌ముదిరాజ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారమోని రాధకృష్ణ, వేముల రమేష్, బోయ రమేష్, కె.కిరణ్‌చారి, హరికిషన్, ప్రధాన కార్యదర్శి ముదుమాల శ్రీకాంత్, సంయుక్త కార్యాదర్శులు చెరుకుల రవి, మామిళ్ల మహేష్, దయానంద్, కోశాధికారి పుంజాల శ్రీనివాస్‌గౌడ్, ఉప కోశాధికారి వర్కల చందు, మీడియా సెల్ కన్వీనర్ బుడిగేల బాబురావు, రఘుయాదవ్, పుస్తకాల వంశీ, సురేష్‌ముదిరాజ్, పిట్టల జై హింద్‌ముదిరాజ్, శంకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

